రోడ్ ట్యాక్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఉద్దె మద్దిలేటి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ప్రయాణికుల వాహనాలపై హరిత పన్ను గతేడాదే భారీగా పెంచి మోయలేని భారం వేసిన ప్రభుత్వం తాజాగా త్రైమాసిక పన్నును పెంచి మరోసారి నడ్డివిరిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ (అనుబంధం) జిల్లా నాయకుడు ఉద్దె.మద్దిలేటి.శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. శనివారం ఆయన స్పందిస్తూ ఇప్పటికే డీజిల్ ధరలు పెరగడం, పక్క రాష్ట్రాల్లో తగ్గిన డీజిల్ ధరలు, తక్కువ పన్నుల వల్ల వాటితో పోటీ పడలేక రాష్ట్ర ప్రభుత్వం సరుకు, రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నును 25 శాతం నుంచి 30 శాతం వరకు పెంచేలా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీలలో ఆటోలు నిలుపుకోవడానికి కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ అధికారులు స్థలాలు కేటాయించాలని, వారు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను పోలీసులు అమర్యాదగా మాట్లాడటం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆటో ట్రాన్స్ పోర్ట్ కార్మికులపై పెద్ద మొత్తంలో జరిమానాలు విధించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1 ని రద్దు చేయాలని కోరారు. ప్రైవేటు బస్సులు నడిరోడ్డుపై అరగంట పాటు నిలబెట్టుకోని ట్రాఫిక్‌కు ఇబ్బంది పెడుతున్నా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని, పోలీసులు ఆటో డ్రైవర్లకు జరిమానాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకోవాలి:టిడిపి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో కేవలం అధికార పార్టీ నాయకులకు మాత్రం సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించుకొనే విధంగా ప్రతి పక్షాలను అణగదొక్కాలని ఒక చీకటి జీఓ ను తేవడం, హైకోర్ట్ దానిపై స్టే ఇవ్వడం చాలా సంతోషమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి హరిప్రసాద్‌లు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా కడప కోటిరెడ్డి సర్కిల్ లో భోగిమంటల్లో చీకటి జీఓల ప్రతులను తగులబెట్టారు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కేవలం చంద్రబాబు, లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చీకటి జీఓ ను తేవడం అనేది బ్రిటిష్ పరిపాలన గుర్తుకు వస్తుందన్నారు. ప్రజలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాలను అణగ దొక్కడమే సైకో ముఖ్యమంత్రి పరిపాలన వుందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ సైకో ముఖ్యమంత్రి వలన పేదవారు ఎవ్వరూ సంతోషంగా లేరన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు పీరయ్య, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్ నాథ్ రెడ్డి, బెస్త కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యాటగిరి రాంప్రసాద్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాష్ట్ర లీగల్ ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, శాప్ మాజీ డైరెక్టర్ జయచంద్ర, అమీర్ ఖాసీం, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారాయుడు యాదవ్, అనిల్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవో ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేసిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం తెల్లవారుజామున 5 గంటలకు బద్వేల్ రూరల్ ప్రాంతం తిమ్మరాజు పల్లె లో జీవో ఒకటి ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను హరించే ఇలాంటి చీకటి జీవోను తీసుకురాలేదని ఈ ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 1861లో బ్రిటిష్ కాలంలో స్వాతంత్ర పోరాట యోధులను అణిచివేయడానికి తీసుకొచ్చిన సెక్షన్ 30 ప్రకారం కూడా ప్రభుత్వాలు రోడ్ షోలకు ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని ఉంది.కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఒకటి ప్రకారం అనుమతి ఇవ్వకూడదని ర్యాలీలు సభలు సమావేశాలు పెట్టకూడదని ప్రజలు పెట్టుకునే అర్జీలు కూడా తిరస్కరించాలని జీవోలో స్పష్టంగా ఉందని జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం అవుతాయని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ నాయకులు గోపయ్య శేఖర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చీకటిజీవోను జారీచేయడం దారుణం: టీడీపీ



విశాలాంధ్ర-వేంపల్లె: రోడ్‌షోలు, సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తూ వైసీపీ ప్రభుత్వం జీవోనంబరు-1 జారీచేయడం దారుణమని టీడీపీ కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ ధ్వజమెత్తారు. వేంపల్లెలో సీఎం జగన్ తీసుకొచ్చిన చీకటి జీవోను శనివారం భోగి మంటల్లో ఆయన దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ హయాంలో 1861లో జారీ చేసిన జీవోను ఇప్పుడు విపక్షపార్టీల నాయకులు గొంతునొక్కడం కోసం చీకటి జీవోను జారీ చేయడం దుర్మార్గమన్నారు. బ్రిటిష్ పాలకులు కూడా జీవోను అమలు చేయలేదన్నారు. కనీసం బ్రిటిష్ పాలకులకు ఉన్న కనికరం కూడా జగన్‌కు లేకపోవడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. స్వాతంత్ర్యానంతరం ఇంత వరకు దేశంలో ఎక్కడా ఇలాంటి జీవోలను ఏ ప్రభుత్వం కూడా అమలుచేయలేదన్నారు. ఇటీవల నిర్వహించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సభలకు వస్తున్న అశేష జనవాహినిని చూసి జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. చీకటి జీవోను ఉపసంహరించుకునేంత వరకు టీడీపీ తరుపున పోరాటం చేస్తామని రవికుమార్ వెల్లడించారు.

ప్రతి ఒక్కరిలో సంక్రాంతి వెలుగులు నింపాలి: కాంగ్రెస్



విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రతి ఒక్కరిలో సంక్రాంతి వెలుగులు నింపాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో వచ్చే పండుగలలో సంక్రాంతి పండుగ కూడా అతి ముఖ్యమైన పండుగ అన్నారు. కుటుంబ సభ్యులతో బంధుమిత్రాధులతో హాయిగా సుఖసంతోషాల మధ్య సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, రాష్ట్రంసభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకవర్గాలు:యుటిఎఫ్



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా బద్ధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆరోపించారు. శనివారం యుటిఎఫ్ కార్యాలయంలో ప్రాంతీయ మండలాల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ బాధ్యతలనుండి తప్పుకునేందుకు విద్యను సంస్కరణల పేరుతో ప్రైవేటీకరిస్తున్నాయని ఆరోపించారు. పాఠశాలల విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ ప్రాథమిక పాఠశాలలకు పాడె కడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. తాను అధికారంలో కొస్తే వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్నదండలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ గద్దెనెక్కాక మాట తప్పాడని విమర్శించారు. చేసిన పనికి ఒకటో తేదీకి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ప్రభుత్వము ఉండటం దారుణమన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి కె.జోజయ్య, జిల్లా మాజీ కార్యదర్శి చెన్నయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షగట్టి వేధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన స్థానాలు కేటాయించాలని, ఉపాధ్యాయ బదిలీలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పోరుమామిళ్ల అధ్యక్షులు కృష్ణయ్య, ట్రెజరర్ ఈశ్వరరావు, కాశినాయన మండలం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కలసపాడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, చంద్రశేఖర్ నాయకులు మస్తాన్ వలి, విజయరావు, చిన్నకృష్ణయ్య, నూనె శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను హరించే జీవో నెంబర్ 1 ని పూర్తిగా రద్దు చేయాలి



విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని భోగి పండుగ సందర్భంగా భోగిమంటల్లో చీకటి జీవో నెంబర్ ఒకటి ప్రతులను దగ్ధం చేసినట్లు సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనవరి ఒకటో తేదీన తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి రాష్ట్రంలో ర్యాలీలు నిరసనలు ధర్నాలు సభలో నిర్వహించకూడదని వాటిని నిషేధిస్తూ తీసుకొచ్చిన జీవనం సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు ఇలాంటి జీవోలను తీసుకురావడం అంటే మానవ హక్కులను హరించేయడమేనని ఇలాంటి చీకటి జీవోల తో ఉద్యమాన్ని అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. హైకోర్టులో ఈ జీవోను సస్పెండ్ చేసిందని తక్షణం ఈ జీవన రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు చెనరాయుడు, చంద్రకాంత్ రవిచంద్ర ప్రసాద్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయులను కలుపుకుంటాం:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆత్మీయులను కలుపుకొని కలుపుమొక్కలను ఏరి పారేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కళాశాలలో చదివేటప్పటి నుండి స్నేహితులంగా ఉన్నామని తెలిపారు. ఇటీవల శివచంద్రారెడ్డి తనకు చిన్న చిన్న మనస్పర్ధలు వచ్చాయని కొంత దూరం ఉన్నప్పటికి నా ఆత్మీయులు ఎవరయితే ఉంటారో నాకు పార్టీ పట్ల విధేయత, నన్ను గౌరవిస్తూ దూరం అయితే ఎంతో బాధ కల్గిస్తుందన్నారు. శివచంద్రారెడ్డిపై తనకు ఎంతో ప్రేమ ఉందని నా తమ్ముడు లాంటి వారితో సమానం అన్నారు. స్వచ్ఛందంగా శివచంద్రారెడ్డి ఎమ్మెల్యే విశయంలో తప్పుగా ప్రవర్తించానని భావించి తన అభిప్రాయాన్ని ఒక వ్యక్తి ద్వారా మనస్ఫూర్తిగా ఆహ్వానించడం జరుగుతున్నదన్నారు. పార్టీలో ఉండే ప్రతి ఒక్కరు నాకు తమ్ముళ్లలాంటి వారని వారికోసం వారి ఉన్నతి కోసం నా సర్వస్వం దార పోసేందుకు సిద్ధం అన్నారు. కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్‌గా తాను విజయం సాధించడానికి ఎమ్మెల్యే రాచమల్లు కృషి ఎంతో ఉందన్నారు. కలిసి పనిచేసి పార్టీని మరింత అభివృద్ధి, బలోపేతం చేస్తారని ముఖ్యమంత్రి చెప్పినట్లు భవిశ్యత్తు ఎన్నికలలో 175సీట్లు కైవసం చేసేందుకు పనిచేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, ఇర్ఫాన్ బాష, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి :తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్‌లో కూడా హిమాచల్‌ప్రదేశ్ తరహాలోనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లెలో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా తెచ్చిన జీవోలను భోగి మండలలో ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీకి హిమాచల ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. దీనివలన 1.36 లక్షల ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఏటా 900 కోట్ల రూపాయలు అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆయన అన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘన్ రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు, కాంగ్రెస్ మిత్ర, పక్షంగా ఉన్న జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించే నిర్ణయాన్ని తీసుకోవడం చారిత్రకమన్నారు. హర్షణీయమన్నారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామిని కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చాక వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తానని హామీనిచ్చి నాలుగు సంవత్సరాలైనా ఇంతవరకు అగతిగతిలేదన్నారు. మాట తప్పడం - మడమ తిప్పడం ముఖ్యమంత్రి జగన్కు నిత్యకృత్యమైందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. హిమాచలప్రదేశ్ రాజస్థాన్, ఛత్తీస్ ఘన్లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించినప్పుడు ఏపీలో వైసీపీ ప్రభుత్వానికి ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, ఉద్యోగులకు ఎన్నికల మానిఫెస్టో ఇచ్చిన మిగిలిన హామీలను కూడా అమలు చేయాలని అలాగే జీవోను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, బద్రి, రాఘవయ్య, అమర్, తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని 8వ వార్డులోని శ్రీనివాసనగర్‌లో శనివారం 7వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాసనగర్‌లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రజలు ప్రవీణ్‌కుమార్ రెడ్డికు ఘనస్వాగతం పలికారు. తాము ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. ఈ సంధర్భంగా టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో రాక్షస పాలన సాగుతోందని, కనుచూపుమేరలో అభివృద్ధి కనపడటం లేదని, హామీల విశయంలో మాట తప్పి ప్రొద్దుటూరు ప్రజలకు మొండి చేయి చూపించిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాలనను పక్కనపెట్టి ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజలపై అనేక పన్నుల భారం మోపుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. రాచమల్లు పాలన ప్రొద్దుటూరు నియోజికవర్గ ప్రజల ఖర్మ అన్నారు. వ్యాపార వర్గాలకు ఈ ప్రభుత్వం మూడున్నర సంవత్సర కాలంలో ఏం ప్రయోజనాలు చేకూర్చారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే చేస్తున్న ఆగడాలను 2024ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి రెండు సెంట్లలో ఇళ్లు నిర్మించి ఒక చేత్తో పట్టా మరో చేత్తో తాళాలు ఇస్తానని చెప్పి ప్రజలకు మోసం చేశారని అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో వ్యాపార వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో టీడీపీకి బ్రహ్మరధం పడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, శ్రీనివాసులు, కరీముల్లా, బూన్, షఫీ, శ్రీనివాసులు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కడప క్రైం : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఈ తరం వారికి గుర్తుచేస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం కర్నూల్ రేంజ్ డి.ఐ.జి ఎస్.సెంథిల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై సంబరాలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ నేతృత్వంలో నూతన పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, గాలిపటాల హెూరు, ఎడ్ల బళ్ల చప్పుడు, సంప్రదాయ పిండి వంటలు ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యేలా చేశాయి. నూతన పోలీస్ పెరేడ్ మైదానంలో భోగి మంటను వెలిగించి డి.ఐ.జి ఎస్.సెంథిల్ కుమార్ సంబరాలకు శ్రీకారం చుట్టారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ఒక ప్రత్యేకత ఉందని కర్నూల్ రేంజ్ డి.ఐ.జి ఎస్.సెంథిల్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో గత మూడు రోజులుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారని, ముగింపు కార్యక్రమం కూడా ఇదే రోజు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి ప్రేర్ణా కుమార్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎన్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి రమణయ్య, జిల్లాలోని డి.ఎస్.పి లు, ఎన్.బి ఇన్‌స్పెక్టర్లు యు.వెంకట కుమార్, రాజప్రభాకర్, సి.ఐ, ఎస్.ఐలు, ఆర్.ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవోను రద్దుచేయాలి: టీడీపీ

విశాలాంధ్ర -వేంపల్లె: సభలు, సమావేశాలు, రోడ్‌షోలపై ఆంక్షలు విధిస్తూ వైసీపీ ప్రభుత్వ జారీ చేసిన చీకటి జీవోను రద్దు చేయాలని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ డిమాండ్ చేశారు. వేంపల్లెలో శనివారం భోగి మంటల్లో చీకటి జీవోను వారు దహనం చేశారు. వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ జీఓ నెంబరు 1అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ద్వారా సంక్రమించిన భావ ప్రకటన స్వేచ్ఛకు ఇది విఘాతం అన్నారు. జనవరి 23 వరకు సస్పెండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం బేషరతుగా ఈ జీఓ ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, గంగధర్, గోగుల మల్లికార్జున, మారుతి, ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, దక్కా రమేష్, రైతు సంఘం తాలూకా ఇన్ చార్జ్ నాగభూషణం రెడ్డి, మహబూబ్ షరీఫ్, యాసిన్, పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆడమ్స్ ఎలక్ట్రానిక్ బైక్స్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బైకులలో సరికొత్త ఎలక్ట్రానిక్ ఆడమ్స్ బైక్స్ ను ప్రొప్రైటర్ పానేటి అంకుల్ అందుబాటులోకి తేవడం చాలా ఆనందదాయకమని కడప డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వెంకట శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బైక్ వాడడం వల్ల పొగ నుంచి కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. ఇలాంటి ఎలక్ట్రికల్ బైకులు బ్యాటరీల చార్జింగ్ ద్వారా కనిపెట్టడం మంచి పరిణామన్నారు. ఇలాంటి ఆడమ్స్ ఎలక్ట్రికల్ బైక్ వాడడం వల్ల పొల్యూషన్ వాతావరణంలో ఉంటుందన్నారు. ఈ ఆడమ్స్ ఎలక్ట్రికల్ బైక్స్ అందరూ వాడాలని తెలిపారు. అలాగే సిద్ధవటం మార్కెట్ యార్డు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పానేటి అంకుల్ ఇలాంటి ఆడమ్స్ ఎలక్ట్రికల్ బైక్స్‌లను కడపలో పెట్టడం శుభ పరిణామన్నారు. కడప ప్రజలకు పానేటి అంకుల్ వాళ్ళ కుటుంబ సభ్యులకు కడప ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శైలజ ఎంటర్ప్రైజెస్ షోరూమ్ ప్రొప్రైటర్ పానేటి అంకుల్ మాట్లాడుతూ ఆడం సెలక్ట్రికల్ బైక్ వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని బ్యాటరీ చార్జింగ్ కెపాసిటీ 3 నుంచి 4 గంటల చార్జింగ్ ను 80 నుంచి 120 కిలోమీటర్లు మైలేజీ వచ్చిందన్నారు. ఆడంస్ కంపెనీ మోటార్స్ మూడు సంవత్సరములు గ్యారెంటీ వారంటీ వాటర్ ప్రూఫ్ మోటర్ బోస్కో బ్యాటరీ ప్రాస్పెట్ రసాయనంతో కలిపి ఉంటుందన్నారు. 93 శాతం చార్జి అయిన వెంటనే ఆటోమేటిక్ అడాప్టర్లో ఫ్యాన్ బంద్ అయి పోయి కరెంటు తీసుకోదు అన్నారు. ఈ వాహనమునకు రివర్స్ గేర్ సెల్ చార్జింగ్ ఉంటుందన్నారు. వాహన ప్రస్తుత ధరలు 96,వేల నుంచి 1.50 వేల వరకు కలదు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ హరికృష్ణ, అశోక్, దిల్వార్, మహేష్, సాయిని, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతికగా పండుగలు జరుపుకోవడం ఎంతో హర్షణయం : ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:కడప నగరంలోని ద్వారక నగర్ లో ఉన్న వాసు గారి స్వగృహంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి (వాసు) సంక్రాంతి విందు ఇచ్చిన సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, వాసు గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేకగా పండుగ జరుపుకోవడం ఎంతో హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పలువురు ప్రముఖులు ముస్లిం ఐక్య వేదిక కడప ఇంచార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలు సాగనివ్వం

రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో వైసిపి అరాచకాలను సాగనివ్వమని రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు శనివారం భోగి పండుగను సందర్శించుకుని కడప కోటిరెడ్డి సర్కిల్ భోగి మంటల్లో జి.ఓ నెం.1, అలాగే స్థానిక నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేసి, అనంతరం రాష్ట్ర తెలుగు యువత ఆధ్వర్యంలో సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే పోస్టర్‌ను పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు టీడీపీ నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమరనాథ రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి శివారెడ్డి, ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యులు పీరయ్య, యాటగిరి రాం ప్రసాద్, శాప్ మాజీ సభ్యులు జయచంద్ర, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి జియా ఉద్దీన్, అడ్వకేట్ గద్ద గుర్రప్ప, పుట్లంపల్లి ప్రసాద్ రెడ్డి, తెదేపా నాయకులు,తెలుగు యువత, టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దేవాంగ కులస్థులకు క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్టి నాగశయణం డిమాండ్‌చేశారు. దేవాంగ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాక్షస రాజైన రావణాసురుడు దేవాంగులకు నాయకుడని బాలకృష్ణ మాట్లాడటం పరిహాసం చేయడం దేవాంగ కులస్థులను కించపరచడమే అన్నారు. రాష్ట్రంలోని దేవాంగ కులస్థులు సైతం బాలకృష్ణ వ్యాఖ్యల పట్ల ఖండిస్తున్నారని తెలిపారు. హిందూపురంలో దేవాంగులు బాలకృష్ణకు ఓట్లు వేసి గెలింపించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉట్టి లక్ష్మీనారాయణ, పోసా రామచంద్రుడు, కాటం రామకృష్ణ, కాటంరామచంద్రుడు, గిద్దటూరు ఈశ్వరయ్య, గిద్దలూరు గంగాజలందర్, రాగానరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వైఎస్సార్‌టీఎఫ్ కేలండరు ఆవిష్కరణ



విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలోని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి స్వగృంలో ఏపీ వైఎస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర కేలండరును శనివారం ఆవిష్కరించారు. వైఎస్సార్ టీఎఫ్ కేలండరు రూపకల్పం బేషుగ్గా ఉందని పలువరు కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు సికె వెంకటనాథరెడ్డి,, జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పవన్, జగన్‌మోహన్‌రెడ్డి, ఓబులరెడ్డి, సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సతీష్, గంగాధర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ ప్రజలకు టీడీపీ కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రుషికేశవ తెలిపారు. ఈసందర్భంగా రుషికేశవ మాట్లాడుతూ రైతులు పాడిపంటలతో పాటు బోగభాగ్యాలు రైతులకు పంచేలా ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

డా. పల్లా కృష్ణకు ఘన సన్మానం



విశాలాంధ్ర కమలాపురం : సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ పీజీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. పల్లా కృష్ణ గారికి బద్వేలు శ్రీ బద్దెన కళాపీఠం వారు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో ఘనంగా సత్కరించడం జరిగింది. యువ సాహితి అనే సాహితి సేవా సంస్థ ఏర్పాటు చేసి ప్రొద్దుటూరు పట్టణంలో గత పదహారేళ్ళుగా తెలుగు సాహిత్యానికి, తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. తెలుగు ఉపన్యాసకులుగా కూడా పని చేస్తూనే ప్రతి సంవత్సరం వివిధ సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కవి, రచయిత అయిన డా.పల్లా కృష్ణ శ్రీ బద్దెన కళాపీఠం వారు సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఘనంగా సత్కరించడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి.వి.రాజగోపాల్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

సీనియర్ జర్నలిస్టు మృతి



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బొల్లి నరసింహులు మృతి చెందాడు. ఈయన గత 20 సంవత్సరాలుగా పత్రికా రంగంలో పనిచేస్తూ తన పాత్రికేయ వృత్తినే నమ్ముకొని తన జీవన యాగం సాగిస్తుండేవాడు. ఇలాంటి వ్యక్తి శనివారం తెల్లవారుజామున 4.30గంటలకు గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈయన మృతికి పెద్ద ఎత్తున ఏపీయుడబ్లుజె రాష్ట్ర నాయకులు పి.రామసుబ్బారెడ్డి, రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, ఒంటిమిట్ట మండల టీడీపీ అధ్యక్షులు గజ్జెల నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఓబినేని సుబ్బమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు నామాల వెంకటయ్య, నామాల వెంకటసుబ్బయ్య, మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చింతగింజల సుబ్రమణ్యం, తుమ్మలకుంట ఈశ్వరయ్య,ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నాగరాజు, సీనియర్ పాత్రికేయులు ఎనమదల కిరణ్‌కుమార్, విశాలాంధ్ర విలేకరి గుండ్రాతి మహేశ్వరయ్య, ఎక్సైజ్ సీఐ అంగదాల వెంకటసుబ్బయ్య, సోమశిల అంగదాల చిన్న, రాయల్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

భోగి మంటల్లో చీకటి జీవో కాపీలను దగ్ధం చేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు తెల్లవారుజాము నగరంలో మద్రాస్ రోడ్డులో కోందాయపల్లి గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో ఒకటి సంబంధించిన కాఫీలను భోగిమంటల్లో ధగ్నం చేసిన అనంతరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వివిఎస్ అమీర్ బాబు, నగర పార్టీ అధ్యక్షులు సానపురెడ్డి శివకొండా రెడ్డి మాట్లాడుతూ తెదేపా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ ఎన్టీఆర్ విగ్రహం ముందు ప్లకార్డులు పట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఫ్లకార్డులతో పాటు జీవో కాపీలను అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ కాఫీలను కూడా భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న ఆ ప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల శివరామ్,అదికార ప్రతినిది ఆమూరి బాలదాసు, బుర్రి రెడ్యేయ్య యాదవ్, మెకల వేంకటేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు జింకశ్రీనివాసులు, సి.యస్.నాసర్ ఆలీ, వరప్రసాద్, మాసా కోదండరామ్, నభికోట శ్రీనివాసులు, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పేసుబాల ప్రేమ్ కుమార్, మమ్మద్ ఆలీ, శివశంకర్ రెడ్డి, వార్డు ఇన్చార్జులు బండి జయశేఖర్, కోండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, వరదా కిరణ్ యాదవ్, గాజులపల్లి రాఘవేంద్ర, మురికినాటి రామంజనేయులు, శ్రీనివాసులు, మెకల తిరుపాలయ్య, షేక్ భాష, టిడిపి నగర నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చీకటి జీఓ నెం.1ను నిషేధించాలి

విశాలాంధ్ర-కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం ర్యాలీలు, రోడ్డు షోలు, ప్రజా ఉద్యమాలను కాలరాసే విధంగా బ్రిటిష్ కాలం నాటి చీకటి జీఓనెం.1ని వెంటనే నిషేధించాలని అఖిలపక్షం మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జీఓ నెం.1ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయించడం జరిగిందని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా ప్రభుత్వం దుర్మార్గంగా తెచ్చిన జీఓను రద్దుచేయాలని రాష్ట్ర హైకోర్టును కోరడంతో ఈ నెల 23వ తేది వరకు నిలిపివేయడం జరిగిందని పేర్కొన్నారు. న్యాయస్థానం జీఓ కొట్టివేయక ముందే ప్రభుత్వం జీఓ రద్దు చేయాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, తెలుగుదేశం యువనాయకులు గోరుశెట్టి బాబు, తెలుగుమహిళా అధ్యక్షురాలు పద్మజ, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతుసంఘం అధ్యక్షులు జయంతు, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, గిరీష్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డయ్య భవిష్యత్ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఎదగాలి

వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్యకు సంక్రాంతి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-అట్లూరు : బోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకొని మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అట్లూరు క్రాస్ రోడ్డు అవధూత అబ్బిరెడ్డి స్వామి దేవాలయం వద్ద రెడ్డయ్యను వారి సతీమణి మాజీ మండల ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ వారి తనయుడు మనోజ్ రిటైర్డు వీఆర్ఓ అబ్బిరెడ్డిలను అభిమానులు కలిశారు. భవిష్యత్ రాజకీయాల్లో అట్లూరు మండలంలోనే కాకుండా బద్వేల్ నియోజకవర్గంలోనే తిరుగులేని శక్తిగా రెడ్డయ్య ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

మండల ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు అనధికారులకు పత్రికా విలేకరులకు, వ్యాపారవేత్తలకు, రైతులకు వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డయ్య మాట్లాడుతూ రైతులు సిరిసంపదలతో ప్రతి ఇల్లు తులతూగాలని అబ్బిరెడ్డిస్వామిని వేడుకున్నామన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ను కాసేపు తిలకించారు. ఈ కార్యక్రమంలోఅగ్రహారం నరసారెడ్డి, బోవిళ్ల లక్ష్మీనరసారెడ్డి, పొత్తపి నరసింహ, పెంచలయ్య, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోగి మంటల్లో జీవో నెంబర్ 1 పత్రాలు

విశాలాంధ్ర- జమ్మలమడుగు : తెలుగు ప్రజల ముఖ్య పండుగ అయిన సంక్రాంతి పండుగలో భాగంగా నేడు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని పొన్నతోట గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతోకలిసి భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మొదటగా రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు, పెరిగిన విద్యుత్ చార్జీలు ఇంటి పన్ను, చెత్త పన్నులు తదితర విపరీతంగా పెంచి ప్రజలను ఇబ్బందులు పేడుతున్నారని తెలిపారు. ఇలాంటి అరాచక పాలనను వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో గద్దె దింపాలని తెలిపారు. ఈ సందర్భంగా జీవో నెంబర్-1 పత్రాలు భోగి మంటల్లో దగ్ధం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు యువకుడులాగా ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని, టిడిపి నాయకులు ప్రజల్లోకి వెళితే వైసీపీప్రభుత్వం గద్దుకాలం వస్తుందని సీఎం జగన్ జీవో నెంబర్ -1 ప్రవేశ పెట్టాడని అలాంటి జీవోలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అందుకోసం టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మైనార్టీనాయకులు కళాయగిరి ఖదీర్, నాయకులు పొన్నతోట శీను, రాయల్ కిరణ్, జయచంద్ర, నరసింహ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగుగంగ కాలువలో మృతి చెందిన మత్తయ్యకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులుగా, విద్యార్థి, యువజన సంఘంలో సిపిఐ పార్టీ సభ్యునిగా 20 సంవత్సరాలు అనునిత్యం సంగాల రంగాల పని చేసిన కదుగు మత్తయ్య అలియాస్ రామయ్యకు పోరుమామిళ్ల సిపిఐ మండల పార్టీ అర్పించారు. శుక్రవారం మండలం బొప్పాపురం పైన తన వ్యక్తి పొలానికి నీళ్ల కోసం తెలుగు గంగ కాలవలో తూము వద్ద పోయి, జారిపడి మృతి చెందడం జరిగింది. అనంతరం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసులు, అందరు కూడా శ్రమించి శనివారం ఉదయం ఉదయం ఐత్రంపేటపై భాగాన తెలుగు గంగ కాలవలో శవం కనిపించింది. అనంతరం వారి స్వగ్రామం బొప్పాపురంలో అంత్యక్రియలు నిర్వహించారు. మత్తయ్య భార్య ముత్యాలమ్మ, వారి కుమారుడు సిద్దయ్య, వారి కుమార్తె స్వాతి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, సిపిఎం నాయకులు వీరయ్య, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ నేత వాసుకి సంక్రాంతి శుభాకాంక్షలు

జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తాహిర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సంక్రాంతి శుభాసందర్భంగా జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తాహిర్ టి.డి.పి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు దంపతులకు పూలబొకే ఇచ్చి పండగ శుభాకాంక్షలు తెలిపారు. టి.డి.పి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు తన స్వగృహంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా కులమాతలకు అతీతంగా పండుగ విందు ఇవ్వడం అభినందనీయం అని జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తాహిర్ అన్నారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర తొలి పండగ సంక్రాంతితో మొదలు అవుతుందని అని పండగలను కూడా ప్రజలు సుఖసంతోషలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేత అబ్దుల్ వాజీద్, టిడిపి మైనారిటీ రాష్ట్ర నాయకులు జిలాని బాషా, ఆర్.కె సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, యూ.ఏం.ఎఫ్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ఖాన్, అశ్రఫ్ అలీ ఖాన్ పాల్గున్నారు.

జీవో నెంబర్ 1 రద్దు చేసే వరకు పోరాటం

భోగిమంటల్లో జి.ఓ ప్రతుల దగ్ధం -అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతల హెచ్చరిక
హైకోర్టు చివాట్లు పెట్టినా మారని ప్రభుత్వ వైఖరి -నిరసన తెలిపిన వారిపై కేసులు పెడితే ఉద్యమం మరింత ఉధృతం

విశాలాంధ్ర-కడప రూరల్ : జగన్ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే కాలం చెల్లిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేసే వరకు పోరాడుతామని శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద భోగిమంటల్లో జీవో ప్రతులను దగ్ధంలో అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపియం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ఎస్ఏ సత్తార్, ఆర్సిపి మక్బూల్ బాషా, బీసీ మహాసభ అవ్వారు మల్లికార్జున, విహెచ్పిఎస్ చిన్న సుబ్బయ్య లోక్ సత్తా నాయకులు కృష్ణ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చేందుకు పాదయాత్రలు ఓదార్పు యాత్రలు రోడ్ షోలు, రోడ్లపై సభలు సమావేశాలు దీక్షలు చేయచ్చు కానీ జగన్ అధికారంలో ఉంటే ప్రతిపక్షాలు ప్రజలు చేయకూడదా? రాజ్యాంగం నీ ఒక్కనికే హక్కులు కల్పించలేదని అందరికీ సమాన హక్కులు కల్పించిందన్న విషయం జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు 151 స్థానాలు కట్టబెడితే సివిల్ సర్వీస్ ఐఏఎస్ అధికారుల సేవలు సలహాలు ఉపయోగించి పరిపాలన చేయకుండా వందల మందిని సలహాదారులుగా నియమించుకుని పరిపాలనను నాశనం చేశారన్నారు. రాష్ట్రంలో ప్రజలలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మైన్స్, వైన్స్, ల్యాండు, శాండు మాఫియా అధికార పార్టీ అండదండలతో యదేచ్ఛగా దోపిడీ చేస్తా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రదర్శనలు, సభలు సమావేశాలు, నిరసనలు నిషేధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జీవో 1 తీసుకొచ్చిందని ఈ జీవో రాజ్యాంగ విరుద్ధమని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలో అధికరణ 19 (1) ఏ ప్రకారం వాక్ స్వాతంత్రం భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని ప్రజలు తమ అభిప్రాయాలను భావాలను వెల్లడించుకోవచ్చన్నారు. అయితే రాజ్యాంగం హక్కులు కాలరాస్తూ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలతో సభలు ఊరేగింపులు, ప్రదర్శనలు, నిషేదం చేయటం సమంజసం కాదన్నారు. తక్షణమే జీవో నెంబర్ ఒకటిని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఇంటింటికి జగన్మోహన్ రెడ్డి నియంత్రత్వ విధానాలను తీసుకెళ్తామన్నారు. జీవో రద్దు కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఏపీ హైకోర్టు ను ఆశ్రయించగా కోర్టు ఈనెల 23 వరకు జీవోను సస్పెండ్ చేయడంతో పాటు ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ వైఖరిపై చివాట్లు పెట్టినప్పటికీ వైఖరి మార్చుకోకుండా నిరసన తెలియజేసిన వారిపై కేసులు పెట్టాలని ఆలోచిస్తున్నదని అటువంటి చర్యలకు పాల్పడితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీవో నెంబర్ 1 రద్దు కోరుతూ భోగి మంటల్లో ప్రతుల దగ్ధం కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.ఆంజనేయులు, పి.కృష్ణమూర్తి, ఎస్.వెంకటశివ, ఎల్.నాగ సుబ్బారెడ్డి, సి. బషీరున్నిస, యం.వి సుబ్బారెడ్డి, సి.సుబ్రమణ్యం, కేసి బాదుల్లా, టి. మనోహర్ రెడ్డి, కె. మునయ్య, జి. మద్దిలేటి, పి. మల్లికార్జున, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, ఆర్. బాబు, నారాయణ, సుబ్బరాయుడు, మధు బాలాజీ, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వలసగాండ్ల సుబ్బరాయుడు, సిపిఎం నగరనాయకులు చంద్రారెడ్డి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

అలనాటి హరిదాసులు ఏరీ..

విశాలాంధ్ర- తొండూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా నెలరోజుల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో హరినామ సంకీర్తనం ఉచ్ఛరిస్తూ బిక్షమెత్తుకుని ఇంటిల్లిపాదిని జీవిస్తూ సంచరించే అలనాటి హరిదాసులు ఏరీ అన్న ప్రశ్న ఉదయిస్తోంది. కాలగమనంలో వారు కనుచూపు మేర కనిపించకుండాపోయారు. సంక్రాంతి అనగానే నింగిలోని చుక్కలు భూమిపైకి దిద్దే అందమైన రంగవల్లులు, గంగిరెద్దులాటలు, హరిదాసులు గుర్తుకువస్తారు. వీటిలో డూడూ బసవన్నలు అప్పుడప్పుడూ కనిపిస్తూ ఉంటాయి. హరిదాసులు మాత్రం కనిపించలేదనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇక హరిదాసుల విషయానికి వస్తే ప్రాచీనకాలం నుంచి ఒక సామాజిక వర్గానికి చెందిన కొంత మంది హరిదాసులుగా వ్యవహరిస్తారు. వీరు నెలరోజుల పాటు ఊరూరా తిరుగుతూ ధనధాన్యాలను సేకరించి కాస్త ఉపాధి పొందుతారు. ముఖ్యంగా ధనుర్మాసం ఆరంభం నుంచి మకర సంక్రాంతి వరకు వీరు హరిదాసులుగా అటు పట్నంతో పాటు పల్లెటూళ్లలో దర్శనమిస్తారు. ఈ నెల రోజుల పాటు అయ్యప్ప నిబంధల తరహాలోనే వీరు కూడా కఠిన, కఠోర నియమాలను ఆచరిస్తారు. కాషాయవర్ణంలో దస్తులు, తలపై కలశం, కుడిభుజంపై తంబూరా, ఎడమ చేతిలో చిటికెలు, నొదుట తిరునామం, తిరుచూర్ణం పట్టెనామాలు వేషధారణతో కనిపిస్తారు. ఇలా ఊరూరా తిరుగుతూ ప్రతి ఇంటి ముందు నృత్యం చేస్తారు. వీరిని చూసి ఇంటి ఇల్లాలు లేదా వారి పిల్లలు ఫలపుష్పాదులతో చారెడు బియ్యం తీసుకురాగా హరిదాసు మోకాటిపై కూర్చుని అక్షయపాత్రలో స్వీకరిస్తారు. ప్రతి ఇంటి ముంగిట కూర్చుని లేవడం కష్టమే అయినా అదంతా మరచిపోయి భక్తిభావాలు ప్రదర్శిస్తారు. ఇలా పగటి వేషదారులు, గంగిరెద్దులవారు, ఎందరెందరో జానపద కళాకారులు సందడితో సంక్రాంతి పర్వదినాలు ముగుస్తాయి. కాలక్రామేణా హరిదాసులు కుటుంబాలు వారి కులవృత్తికి స్వస్తిపలికారని, వారి బిడ్డలు కూడా అదే వృత్తి అచరించకుండా ఉన్నతస్థాయి చదువులు చదివి వివిధ ఉద్యోగాలలో జీవితంలో స్థిరపడిపోవడంతో హరిదాసులు కూడా కనుచూపు మేర కనిపించకుండా పోయారనే వాదన వినవస్తోంది. ఏది ఏమైనా ఒకప్పటి సంక్రాంతి సంబరాలల్లో కనిపించే హరిదాసులు ప్రస్తుతం చాలా వరకు కనుమరుగయ్యారని చెప్పవచ్చు.

ఉత్తరాయణ పుణ్యకాలంలో రామాపురంలో సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర - కమలాపురం : నిత్య కళ్యాణ దేవత మూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన మండల పరిధిలోని రామాపూరం పుణ్యక్షేత్రంలో సంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం ఈ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయ స్థల చరిత్ర ప్రకారం ఉత్తరాయణ పుణ్యకాలం సందర్భంగా శ్రీరాముల వారు లంకలో రావణ సంహారం అనంతరం అయోధ్యకు తిరుగు పయనం లో సీతాదేవి జాంభ వంతుడు ఆయన సైన్యం తో రామాపురం ప్రాంతానికి విచ్చేసి ఇక్కడ నిధురించాడని స్థల చరిత్ర చెపుతోంది. శ్రీ రాముల వారు ఈ క్షేత్రంలో ఉత్తరాయణ పుణ్యకాలం లో నిదురిస్తున్న సమయంలో శ్రీ మహ విష్ణువు శ్రీరాముల వారికి స్వప్న సాక్షాత్కారమై మోక్షాన్ని ప్రసాదించాడని అలాగే వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఈ భువిలో ఎక్కడా లేని విధంగా విశ్వరూపం లొ ఉండేలా శ్రీరాముల వారు ప్రార్థించారని శ్రీ రాములవారి అభీష్ట మేరకు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఇక్కడ ద్వి కందరుడుగా వెలిసినట్లు స్థల పురాణం పేర్కొంటుంది. 2000 సంవత్సరాల క్రితం నాటి ఆలయం భిన్నమైన తర్వాత ఇటీవల గత ఎనిమిది సంవత్సరాల కిందట ఆలయ దేవత మూర్తుల పునః ప్రతిష్ట అనంతరం అయోధ్య నుంచి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారు ఉత్తరాయణ పుణ్యకాలంలో రామాపరం క్షేత్రానికి ఉత్సవ విగ్రహాలు గా ఆలయం పున ప్రతిష్ట జరిగిన మొదటి సంవత్సరం ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం సమయంలో రామాపుర క్షేత్రానికి రావడంతో స్థల చరిత్ర కు మరింత బలం చేకూరింది అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఉత్తరాయన పుణ్యకాలం ప్రారంభం రోజున సాయం సమయంలో సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా కనుల పండువగ ఈ క్షేత్రంలో నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ నిర్వహణ ఏర్పాట్లు ఆలయ కమిటీ సేవకులు నిర్వహిస్తున్నారు. కళ్యాణోత్సవానికి భక్తులు విరివిగా తరలిరావాలని ఆలయ కమిటీ సేవకులు కోరుతున్నారు.

పేదలకు దానం చేస్తేనే స్వర్గానికి మోక్షం

క్వారీ అబ్దుల్సుబాన్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : పేద ప్రజలకు దానధర్మాలు చేస్తేనే మోక్షానికి అర్హులమని మోక్షానికి దారులు తెరుచుకుంటాయని జామియా ఇస్లామిక్ మదరసా ట్రస్టు అధినేత క్వారీ అబ్దుల్ సుబాన్ అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని స్థానిక జామియా మసీదు వద్ద రెండో శనివారం కావడంతో పేద ప్రజలకు మౌజన్లకు, ఇమామ్లకు తనవంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానధర్మాలతోనే మోక్షానికి మార్గం లభిస్తుందని చనిపోయిన తరువాత మనం ఎత్తుకుపోయేది ఏమీ ఉండదని ప్రతి ఒక్కరు బతికుండగానే దాన ధర్మాలు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, అబ్దుల్లా, సీనియర్ జర్నలిస్టు ఎనమదల కిరణ్కుమార్, సీనియర్ జర్నలిస్టు గుంద్రాతి మహేశ్వరయ్య పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందులోని పురాణ ఆలయమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసంను పురస్కరించుకొని శ్రీ విష్ణు గోదాదేవిల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని లెక్చరర్ వెంకట్రామిరెడ్డి ఉమామహేశ్వరి దంపతులు, అలాగే ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మంజుల దంపతులు దగ్గరుండి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకు మునుపు స్వామి వారి మూల విరాట్ లను పట్టు వస్త్రాలు, పూల మాలలతో అందంగా అలంకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కావించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక శిల్పారామంలో భోగి పండుగను పురస్కరించుకుని శనివారం పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక వేత్త ప్రసాద్ కోలా, బలిజ సంఘం ప్రెసిడెంటు గూడూరు గురుప్రసాద్ల సహకారంతో మాస్టర్ చిట్టి, డిజే. డ్యాన్స్ అకాడమి వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా, వస్తావా జానికి వంగ తోటకి, చిన్ని చిన్ని ఆశలు,ఓ పిల్లా మౌనిక తదితర పాటలు ప్రేక్షకులను రంజింపజేశాయి. శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు. 15,16వ తేదీలల్లో కూడా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ ఈ సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం మారెళ్ల మడక సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బొజ్జా నారాయణ రెడ్డి ధర్మపత్ని రెడ్డెమ్మ కుటుంబ సభ్యులు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 1,00116/- రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. భోగి పండుగ సందర్భంగా ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి వేకువజామునే స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు విరివిగా స్వామివారిని దర్శించుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం (ఊరేగింపు) నిర్వహిస్తామని, భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: భోగి పర్వదినంతో సంక్రాంతి పండుగ ప్రారంభమైంది. ఈ సంధర్భంగా తొలిరోజు గోదాదేవి సమేత శ్రీకృష్ణ భగవానుని కళ్యాణాన్ని పట్టణంలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మిప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, మైదుకూరు రోడ్డులోని పాండురంగ స్వామి దేవస్థానం నందు గోదాదేవి సమేత శ్రీ కృష్ణ స్వామి కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ కృష్ణాలయంలో ఆలయ ఛైర్మెన్ చల్లా రాజగోపాల్ సతీసమేతంగా పాల్గొన్నారు. స్వామి అమ్మవారి కళ్యాణానికి తలంబ్రాలు, వస్త్రములు అందచేసి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. అనంతరం పాల్గోన్న భక్తులకు తీర్ధప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో ప్రభుత్వ రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గో పార్శిల్ సర్వీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్యార్డు కమిటీ చైర్మన్ వెన్నపూస రామమోహన్రెడ్డి కోరారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్శిల్ సర్వీసు కేంద్రాన్ని శనివారం ఆయన పులివెందుల డీఎమ్ ఉమామహేశ్వర్రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏవైనా పార్శిల్ పంపాలంటే తాడిపత్రి లేదా పులివెందులకు వెళ్లాల్సి ఉండేదన్నారు. ఈ విషయమై కడప ఎంపీ అవినాష్రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. స్పందించిన ఎంపీ వెంటనే పార్శిల్ సెంటరు మంజూరుకు కృషి చేశారన్నారు. అలాగే సింహాద్రిపురం నుండి ధర్మవరం మీదుగా బెంగళూరుకు బస్సు సర్వీస్ అదే విధంగా పులివెందుల నుండి రాత్రి 8గంటల సింహాద్రిపురంనకు అలాగే సింహాద్రిపురం నుండి పులివెందులకు రాత్రి 8గంటలకి బస్సు సర్వీస్ ను పునర్దించాలని డీఎమ్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నిర్వాహకులు ప్రసాద్. ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

విశాలాంధ్ర-కాశినాయన : సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకొలను ఫౌండేషన్ నిర్వాహకులు పి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాడెద్దులకు అలంకరణ,రైతన్నలకు సత్కారం కార్యక్రమంలో పాల్గొని రైతన్నలను ఘనంగా సత్కరించిన కాశినాయన మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు నల్లేరు విశ్వనాథరెడ్డి, మండల జెడ్పీటీసీ దేవసాని సత్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి ఇటుగుల్లపాడు గ్రామ నాయకులు కె. ఆదినారాయరెడ్డి గ్రామ సర్పంచ్ మామ బి.వెంకట సుబ్బయ్య, బాలయ్య, మండల మాజీ ప్రెసిడెంట్ పీరయ్య, పుల్లయ్య, కొండయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం చిటిమిటి చింతల టోల్ గేట్ దగ్గరలో ద్విచక్ర వాహనంలో వెళ్తూ కింద పడి మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన పల్లా శివలక్ష్మి (35) అనే మహిళ మృతి చెందినది.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేవాంగ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఆ సంఘం అధ్యక్షులు ఉట్టి నాగశయనం, కార్యదర్శి కాటం రామకృష్ణలు పంపిణి చేశారు. ప్రధమ బహుమతి దాత రాగ నరసింహారావు చేతులమీదుగా ముగ్గుల పోటీలలో ప్రధమ విజేత గోదిన సునీతకు గ్యాస్స్టవ్ అందచేశారు. రెండవ బహుమతి ఉట్టి లక్ష్మి-రైస్కుక్కర్, మూడవ బహుమతి రైస్కుక్కర్లను అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మాధవరాయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు సంక్రాంతి భోగి మకర కనుమ పండుగ సందర్భంగా శనివారం లక్ష్మీమాదవరామస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచానూరు చంద్ర సిఐ చలపతి మున్సిపల్ కమిషనర్ పట్టణ అధ్యక్షుడు కెపి లింగన్న ములే భరత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

పెరిగిన ధరలతో పల్లె సీమల్లో కనిపించని సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నిత్యం పెరిగే ధరలతో పల్లె సీమలలో శనివారం సంక్రాంతి సంబరాలు కనిపించలేదు. సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు కొత్త ధాన్యాలు కోడి పందాలు బావలను ఆట పట్టించే కొంటె మరదళ్లతో అత్యంత అహ్లాదకర వాతావరణ నిండుకొని రంగవల్లులతో ముస్తాబయ్యే పల్లె సీమలు నేడు మచ్చుకైనా కనిపించలేదు. సాంప్రదాయబద్ధంగా జరగవలసిన భోగి పండుగ మొక్కుబడిగా మారింది. సంక్రాంతి పండుగ సమయానికి ధాన్యపు రాశులతో కళకళలాడే పంట పొలాలు తీవ్ర వర్షాభావంతో దెబ్బతిన్నాయి. ఇలాంటి దుర్భర పరిస్థితులలో అన్నదాత ఆక్రందనను వినిపించుకునే నాధుడే లేకపోవడం దారుణం. అన్నదాతల పరిస్థితి దుర్భరమవుతున్నది. ఏ ఏడాదికాయేడు భవిష్యత్తు మీద ఆశతో పేరుకుపోయిన అప్పులు కుంపటిని లెక్కచేయకుండానే కొత్త అప్పులు చేసి పంటలు పెట్టుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేస్తున్నడంతో అన్నదాతలు అప్పుల గోతిలోంచి బయటపడలేక కుటుంబ పోషణ కష్టతరమై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తోడు పాలక వ్యవస్థ నిర్బంధ వసూళ్లు విద్యుత్తు బకాయిలు, బ్యాంకు రుణాలు వసూళ్లపై ఒత్తిడి పెరిగి మరింత ఆగమ్యానికి లోనయ్యారు. పదిమందికి పట్టెడన్నం పెట్టిన రైతన్న నేడు తనకు పట్టెడన్నం దొరికితే చాలుననే దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి మునుగడే భయానకం కాగలధనడంలో సందేహం లేదు. ప్రకృతి వైపరీత్యాలలో నలిగిపోతున్న రైతులను ఆదుకోనంతవరకు పేదరికం నిరుద్యోగం నట్టింట నాట్యం చేస్తూనే ఉంటాయి. సంక్రాంతి పండుగ వచ్చిన ఇంటి ముందు గొబ్బెమ్మలను పెట్టుకోవడానికి బాలలకు పశువుల పేడ కూడా కరువవుతున్నదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు,

పీలేరు కు రానున్న నారా చంద్ర బాబు నాయుడు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీలేరుకు రానున్నట్లుతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్ల ఫ్లెక్సీల వివాదంలోటీడీపీ కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి సబ్ జైలుకు తరలించిన క్రమంలో కార్యకర్తలను పరామర్శించడానికి పీలేరు సబ్ జైలుకు సోమవారం 12 గంటలకు రానున్నట్లు తెలిపారు.కావున ఉమ్మడి చిత్తూరుజిల్లా,రాజంపేట పార్లమెంట్, పీలేరు కలికిరి,గుఱ్ఱంకొండ, వాల్మీకి పురం, కలకడ,కేవీ పల్లి, మండలాల వారిగా ఉన్నటీడీపీ నాయకులు అను బంధ సంఘాలు కార్య కర్తలు,టీడీపీ అభిమానులు సోమవారం 12గలకు పీలేరుకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ఆజాదిక అమృత మహోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: కోళ్ళ బైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట గల వెలుగు ప్రత్యేక పాఠశాల అజాదికా అమృత్ మహోత్సవ్ భాగంగా భారత ప్రభుత్వం ఆడిప్ స్కీం వారి ఆధ్వర్యంలో అలింకో వారి సహకారంతో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. అజాదికా అమృత్ మహోత్సవ్ భాగంగా మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్ మెంట్ వారు భారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆడిప్ స్కీం వారి ద్వారా అలింకో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి శ్రీ కృష్ణకిషోర్ గారు వెలుగు నందు నిర్వహించిన కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా మదనపల్లె శాసన సభ సభ్యులు శ్రీ నవాజ్ భాషా గారు, డిఎస్పీ శ్రీ కేశప్ప గారు, అలింకో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి రాజేష్ , మొదట ముఖ్య అతిధులుగా విచ్చేయగా వెలుగు సెక్రటరీ గారు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీ నవాజ్ భాషా మాట్లాడుతూ దివ్యాంగులకు వెలుగు మోహన్ రెడ్డి భాగ్యలక్ష్మి చేస్తున్న సేవలు ఎనలేనివని తెల్పారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు ఇంకా జరగాలని తెల్పారు. మదనపల్లె డిఎస్పీ శ్రీ కేశప్ప మాట్లాడుతూ ఈ పండుగ రోజు ఇక్కడ కు రావడం ఎంతో సంతోషంగా ఉందని దివ్యాంగులకు ఇటువంటి ఉపకరణాలను పంపిణీ భారత దేశం మొతం జరుగుతున్నదనీ తెలిసిందనీ దానిలో భాగంగా ఈ రోజు మీకు మదనపల్లెలో ఈ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందనీ తెల్పారు. అలింకో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి రాజేష్ మాట్లాడుతూ 75 స్వాతంత్ర్య దినోత్సవాలను పూర్తి చేసుకున్న సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్ మెంట్ వారు భారత దేశం మొత్తం ఈ ఉచిత ఉపకరణాల మెగా పంపిణీ కార్యక్రమం చేపట్టిందని దానిలో భాగంగా ఈ రోజు వెలుగులో నిర్వహిస్తున్నామనీ తెల్పారు. అంధులకు స్మార్టకేన్స్, బధిరులకు శ్రవణ యంత్రాలను, విభిన్న ప్రతిభావంతులకు యంఎస్కిట్స్, శారీరక వికలత్వవారికి చంక కర్రలు, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్ మరియు వృద్ధులకు చేతికర్రలు మొత్తం 70 మందికి ఈ ఉపకరణాలను ఎమ్మెల్యే నవాజ్ భాషా , డిఎస్పీ కేశప్ప , అలింకో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి రాజేష్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.

చీకటి జిఓ కాపీలను భోగిమంటల్లో వేసి దగ్ధం చేసిన సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: పౌరహక్కులకు భంగం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జిఓ కాపీలను సిపిఐ ఆధ్వర్యంలో శనివారం భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపుమేరకు చీకటి జిఓలను కోడూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, పుల్లంపేట మండలంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు నంద్యాల సరోజమ్మ, మండల కార్యదర్శి సెల్వం కుమార్, పెనగలూరు మండలంలో సిపిఐ మండల కార్యదర్శి గానుగుపెంట ఆదినారాయణ, కోడూరు మండలంలో సిపిఐ మండల కార్యదర్శి రాజశేఖర్ ల ఆధ్వర్యంలో చీకటి జిఓ కాపీలను వినూత్న శైలిలో భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే అరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే చీకటి జిఓ లు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చీకటి జిఓ లతో ఉద్యమాలను ఆపలేరన్నారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరంకుశత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. అరాచక శక్తులు న్యాయ వ్యవస్థ పైన దాడులకు సాహసిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని పిలుపునిచ్చారు. శంకరయ్య, ఉదయ్ కిరణ్, సుబ్రహ్మణ్యం, నాగేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొని చీకటి జిఓ కాపీలను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.

సంక్రాంతి శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి: సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని హిందూ ముస్లింలు ఐక్యతగా నిర్వహించే భోగి మరియు సంక్రాంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరికి ఈ పండగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిసిసి బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ఎస్ నాగూర్ వలి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుఖం సంతోషాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సంతోషంగా ఉండాలని రైతులు పాడి పంటలతో సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

పార్టీ అభివృద్ధి కృషి చేయండి



విశాలాంధ్ర - రామసముద్రం : పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచనలు చేసినట్లు రామసముద్రం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మాజీ మండలపార్టీ ప్రెసిడెంట్ కృష్ణంరాజు యాదవ్ తెలిపారు.శనివారం నారావారిపల్లిలో చంద్రబాబును కలిసి అయనను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా చంద్రబాబు నాయుడు తనను ఆప్యాయంగా పలకరించడం ఆనందంగా ఉందన్నారు.పార్టీ అధినేత తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి ఏడాది సొంత గ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అధినేత సూచనలు,సలహాలు మేరకు నడుచుకుని పార్టీ గెలుపునకు కోసం నిర్విరామ కృషి చేస్తానన్నారు.

ఎమ్మెల్యే కు శుభకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు. తంబళ్లపల్లె శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకా నాథ రెడ్డి కి సంక్రాంతి పండుగ సందర్భంగా సదుమ్ లో శుభా కాంచలు.తెలిపారు మండలంలో.నీ కార్య కర్తలు అందరూ కలిసి వెళ్ళారు ఈ కార్య.క్రమంలో కోటకడపలి ఎంపీటీసీ రవి కేశవ యారగుటపల్లి మధుకర్ రెడ్డి మరియు.వైఎస్సార్సీపీ.కార్య కర్తలు పాల్గోన్నారు

చీకటి జీవోను రద్దు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-చిట్వేలి : సిపిఐ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలంలో ఎం గొల్లపల్లి. అశోక్‌నగర్. రాజారెడ్డి కాలనీ పంచాయతీలలో రాష్ట్ర పిలుపు మేరకు నెంబర్ వన్ జీవోను భోగి మంటల్లో చీకటి నెంబర్ వన్ జీవోను రద్దు చేయాలని భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమాలను అణచివేయడం కోసమే చీకటి జీవో రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాసేందుకు తెచ్చిన జీవో 1ను రద్దు చేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ చేస్తున్న పోరాటాలకు భయపడి ఈ నల్ల జీవో తెచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి శాఖ కార్యదర్శి చిన్న. అంకమ్మ. పాపయ్య, దేవి, శివ పాల్గొన్నారు.

వెంకటరమణ మృతి బాధాకరం: చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజు పేట గ్రామపంచాయతీ పరిధిలోని రామయ్యపాళెం ఎస్టీ కాలనీకి చెందిన పాలెంకోట వెంకటరమణ మృతి బాధాకరం అని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.మృతి విషయాన్ని స్థానిక జడ్పీటిసి పాలెంకోట రత్నమ్మ, గిరిజన నాయకులు పాలెంకోట చంద్రయ్య ల ద్వారా తెలుసుకుని ఛైర్మన్ హుటాహుటిన మృతుని నివాసానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు.మృతికి సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ పరంగా రావాల్సిన పరిహారం మంజూరుకు కృషి చేస్తామన్నారు.చైర్మన్ తో పాటు జడ్పీటిసి పాలెంకోట రత్నమ్మ, గిరిజన నాయకులు పాలెంకోట చంద్రయ్య తదితరులు వెళ్లి మృత దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఎస్టీ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి, రవీంద్రారెడ్డి స్మారక టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె స్వతంత్ర సమరయోధుడు స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి, రెస్కో చైర్మన్ ప్రజల మనిషి స్వర్గీయ రవీంద్రారెడ్డిల జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం సమరోత్సహంతో ప్రారంభమైంది. టోర్నమెంట్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి వైకాపా మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనందరెడ్డి, సతీమణి రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ అజంతా రాణిలు ప్రారంభించారు. ప్రతి ఏడాది మండలంలోని క్రీడాకారుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాగే మరిన్ని ఆటలు పోటీలు నిర్వహించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతారాణి, అరుణ్ నాగిరెడ్డి, నమస్తే జనశక్తి దినపత్రిక సీఈవో రవి ప్రకాష్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాధ్,తెదేపా నాయకులు యనమల భగవాన్ సహాయ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, చంద్రా నాయక్ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పోవాలి -చంద్రబాబు రావాలి:టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సైకో జగన్ మోహన్ రెడ్డి దిగిపోవాలి, పేదల పాలిట ఆపద్బాంధవుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రావాలి అని టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి రధసారధి కస్తూరి విశ్వనాధనాయుడు అద్వర్యంలో శనివారం టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయం వద్ద స్వార్థపూరిత చీకటి జిఓ కాపీలను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు చీకటి జిఓ లు తెచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు,మాజీ జడ్పీటిసి నాయుడోరి రమణయ్య, మండల అధ్యక్షులు కొమ్మా శివ,మాజీ సర్పంచ్ నార్జాల హేమరాజ్,యువ నాయకులు పోతురాజు నవీన్,పోకల మణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు హస్తి సుప్రజ, సీనియర్ నాయకులు హస్తి చంద్రశేఖర్ రాజు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కటికం సునీత,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తెనేపల్లి చిన్న, మైనార్టీ నాయకులు కరీముల్లా, నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, చంద్రమౌళి, ఐటిడిపి చాంపియన్ వలిమి కుమార్,కైలసాని శీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి పండుగ వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా మొదటి రోజైన భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది రైతులకు పంట చేతికొచ్చే సమయంలో జరిగే సంక్రాంతి పండుగ రైతులు పండగగా జరుపుకుంటారు .అందులో భాగంగానే శనివారం ఉదయం భోగి పండుగ సందర్భంగా తమ ఇంటిలోని పాత వస్తువులను పనికిరాని వస్తువులను ఇంటి ముందర వేసి భోగి మంటలు వేస్తారు.మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో సైతం ఉదయం తమ ఇంటి ముందు భోగి మంటలు వేసి మధ్యాహ్నం పిండి వంటలను చేసుకుని బంధుమిత్రులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉదయం సమీపంలోని ఆలయాలకు వెళ్లి పూజలు జరిపించారు. దీంతో భోగి పండగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

పేదల పక్షపాతి విశాలాంధ్ర

2023 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశాలాంధ్ర దినపత్రిక అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని అమెరికా ఆటా కన్వెన్షన్ డైరెక్టర్ కే,కే, రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చిన్నపరెడ్డి, రాజంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై సుబ్రహ్మణ్యం రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీలో కే,కే, రెడ్డి స్వగృహంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు పత్రిక పోటీ రంగంలో అక్షరాక్షరం.. అభ్యుదయం అనే నినాదంతో నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. 2023 క్యాలెండర్ లో 12 నెలల పేజీలను ప్రకృతి సౌందర్యం ఉట్టిపడేలా నూతన హంగులతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. 70 సంవత్సరాలుగా విశాలాంధ్ర దినపత్రిక ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు పత్రిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎంఈఓ మేడా చంగల్ రెడ్డి, శుభోధ్ రెడ్డి, నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటసుబ్బయ్య, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రామాలయంలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ యలంకూరిభరత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు. యలంకూరి విజయ భాస్కర్, సర్పంచ్ దాసరి కేశవయ్య,మద్దుల రామచంద్రయ్య, కొర్లకుంట కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ , ఆర్ఎంపీ డాక్టర్ వెంకట కృష్ణయ్య, మద్దుల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ రెడ్డెమ్మ యలంకూరిదేవదాసు, కొర్లకుంట ఉత్తన్న, మల్లికార్జున, యలంకూరి రెడ్డి బాబు, దాసరిహర్షవర్ధన్ , హార్మోనిస్ట్ మహాదేవ,యలంకూరి సాయి దిపన్విత పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు రెండు సమానమే

మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం: క్రీడల్లో గెలుపు ఓటములు సామాన్యమేనని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని, రాచపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన విన్నర్సు రన్నర్లకు బహుమతులు ఆయన షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ముగిచేయి పాల్గొన్నందువలన పాల్గొనడం వలన శారీరక ధృడత్వంతోపాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటానన్నారు. విన్నర్ గంగనేరు వడ్డేపల్లె. విన్నర్‌గా నల్లగుట్ట పల్లె టీములుగా నిలిచారు. వైస్సార్సీపీ నాయకులు సర్పంచ్ వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పోస్ట్ వెంకట్రాజు, చలామరెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె సంక్రాతి సందర్భంగా రాయచోటి స్థాయి షటిల్ టోర్నమెంట్ జరిగింది.ఈ కార్యక్రమంలో యర్రపరెడ్డి అజయ్ రెడ్డి పాల్గొని గెలిచినా వాళ్ళకు బహుమతులు అందజేశారు. స్పాన్సర్ మస్తాన్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ జరగడం నాకు చాలా అనందంగా ఉంది. ఈ లాంటి టోర్నమెంట్ మరిన్ని జరుపుతామన్నారు. టోర్నమెంట్ లో 20 టీమ్‌లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి ప్రణయ్,కోటి రెండవ బహుమతి అబ్దుల్, సూర్య మూడవ బహుమతి సూరి, మొహమ్మద్ నాలుగవ బహుమతి అనురూప్,అఫ్జల్ బెస్ట్ ప్లేయర్ అవార్డు అబ్దుల్, సుండుపల్లి గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో జే హరికుమార్, రవి, కాలేషా, చిన్నప్ప, ప్రసాద్, విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరం చెందిన ధనుంజయ, చిన్నంశెట్టిపల్లికి చెందిన నగేష్ ,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: మిట్స్ కళాశాల నందు బి.టెక్ మూడవ సంవత్సరము మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. కడప లోని కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ లో కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు పొందినట్లు ఆయన అన్నారు. మూడవ సంవత్సరము చదువుతున్న ఆర్. మణికంత, సందీప్ కుమార్, మణి తేజ మరియు షేక్ సమీర్ లు క్రాంక్ లీవెర్ మెకానిజం తో బహుళ ప్రయోజన స్ప్రే పరికరం కు ఈ బహుమతులు లభించిందని ఆయన అన్నారు. దేశం నలుమూలల నుంచి ఎంతో మంది పోటీపడిన ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణ రావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు

సచివాలయాల కన్వీనర్ గా సతీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కెవిపల్లి: పీలేరు నియోజకవర్గం కె.వి. పల్లి మండలం,మినమరెడ్డి గారి పల్లికి చెందిన సతీష్ కుమార్ రెడ్డిని కె.వి. పల్లి మండలం సచివాలయాల కన్వీనర్ గా నియమించినందుకు పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ గజ్జెల శీను రెడ్డి,కన్వీనర్ వెంకటరమణా రెడ్డి తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

డిఎస్పీని కలసిన పీలేరు టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సోమవారం పీలేరుకు రానున్నట్లు సమాచారంతెలియడంతో అందులో భాగంగా రాయచోటి డిఎస్పీ శ్రీధర్ పీలేరు పోలీస్ స్టేషన్ చేరుకొనిటీడీపీ నాయకుల తో సంప్రదించారు.చంద్రబాబు నాయుడు కార్యక్రమం ఉందా లేదా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.టీడీపీ నాయకులు లాయర్ సివి రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు జాఫర్, తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్, ఫైరోజ్,మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ పరిధి రొంపిచెర్ల లో ఫ్లెక్సీల వివాదంలో సబ్ జైల్లో ఉన్న టీడీపీ కార్య కర్తలను పరామర్శించడానికి వస్తున్నట్లు వారు తెలిపారు.

బాలకృష్ణ ను కలసిన బీసీ సెల్ అధ్యక్షులు

విశాలాంధ్ర-పీలేరు: సీనినటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చంద్రగిరి నియోజకవర్గం, నారావారిపల్లికి విచ్చేసిన సందర్భంగా పీలేరు టీడీపీ యువ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు వసంతల రాజ కలసి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.బీసీలతో పాటు అన్ని వర్గాల వారు నూతన సంవత్సరా, తొలి పండుగ సంక్రాతి జోష్ తో అందరు కలసికట్టుగా రానున్న ఎన్నికలలో టీడీపీని గెలిపించి అధికారంలోకి వచ్చే విధంగా చేయాలని హితవు చేసినట్లు రాజ తెలిపారు.

చీకటి జీవో నెంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధం

విశాలాంధ్ర-పీలేరు: సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పీలేరు నియోజకవర్గ కె.వి పల్లి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో చీకటి జీవో 1 ప్రతులను శని వారం ఉదయం భోగిమంటల్లో వేసి దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వాలు గాని కేంద్ర ప్రభుత్వం కానీ ప్రజల బావా ప్రకటన స్వేచ్ఛను హరించే ఇలాంటి చీకటి జీవో ను తీసుకు రాలేదని ఈ ఘనత నియంతృప్త ధోరణిలో పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వారు విమర్శించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా జీవోను తీసుకొచ్చిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం ఈ జీవోను వెనక్కి తీసుకునే అంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని వారు హెచ్చరించారు.

పేదలకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆదర్శవిద్యానికేతన్ సమీపంలోని సిఎంఆర్ ఇంటి వెనుక భాగంలోని రాంనగర్ లో శనివారం సంక్రాంతిని పురస్కరించుకుని భోగి పండుగ సంధర్భంగా యర్రతోట ఆంజనేయులు కుటుంబ సభ్యులు పేదలకు 50 మందికి పంచలు, చీర్లు, దుప్పట్లు పంచి పెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. బట్టలు పంపిణీ కార్యక్రమంలో యర్రతోట ఆంజనేయులు కుటుంబ సభ్యులు కుమారులు, కోడళ్ళు, కుమార్తెలు, అళ్ళులు, మనవళ్ళు,మనవరాళ్ళు తదితరులు పాల్గొన్నారు. పంచలు, చీర్లు దుప్పట్లు తీసుకున్న పేదలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. యర్రతోట ఆంజనేయులు కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఉండాలని పేదలు కోరారు.

గ్రామాల్లో వెల్లి విరిసిన భోగి మంటలు

విశాలాంధ్ర-గుర్రంకొండ: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో భోగి మంటలను ప్రజలు ఉత్సాహవంతంగా నిర్వహించుకున్నారు మండలంలోని సంఘ సముద్రం అల్లేపల్లి గుర్రంకొండ సరుమడుగు తరిగొండ గ్రామాలలో భోగిమంటలను సంప్రదాయ ప్రకారంగా నిర్వహించారు పల్లెలకు పట్టణాల నుంచి తరలిరావడం పల్లెల్లో అంగరంగ వైభవంగా వీధులు కళకళలాడుతున్నాయి సంక్రాంతి పండుగకు ముస్తబడుతున్నారు

నేడు తాడు లాగుడు పోటీలు

విశాలాంధ్ర - సుండుపల్లి : నేటి మధ్యాహ్నం మూడు గంటల నుండి తాడు లాగే పోటీలను నిర్వహిస్తున్నట్లు యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి, అరుణ్ నాగిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం మూడు గంటలకు తిమ్మసముద్రం బ్రిడ్జి వద్ద తాడు లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రెండు పొట్టేళ్ళు, ద్వితీయ బహుమతి ఒక పొట్టేలు, తృతీయ బహుమతి ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు ఈ పోటీలలో పాల్గొనాలని కోరారు. ప్రతి టీంకు 12 మంది పాల్గొనాలని 9052068172 ఈ నెంబరుకు ఫోన్ చేసి తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలన్నారు.